క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ సంయుక్త కార్యదర్శిగా ప్రమీల


డీసీసీబీ చైర్మన్ పీవీఎల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రమీల

ఉండి: వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శిగా ఉండి మండలం చెరుకువాడకు చెందిన బందెల ప్రమీల నియమితులయ్యారు. శుక్రవారం ఆమె డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మహిళలకు అన్ని నామినేటెడ్ పదవుల్లో అగ్రస్థానం కల్పించిన పీవీఎల్‌ను రాబోయే ఎన్నికల్లో మహిళంతా గెలిపించి జగనన్నకు కానుకగా పంపుతామని ఆమె చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బందెల జార్జ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సూత్ర ఎగ్జిబిషన్ ఎండ్ ఆఫ్ ఇయర్ షో


సూత్ర ఎగ్జిబిషన్‌లో వస్త్రాలను తిలకిస్తున్న మహిళలు

భీమవరం: పట్టణంలోని ఆనంద ఇన్ హోటల్‌లో సూత్ర ఎగ్జిబిషన్ ఎండ్ ఆఫ్ ఇయర్ షో ఏర్పాటు చేశారు. డిసెంబర్ 29, 30 తేదీల్లో జరిగే ఈ ఎగ్జిబిషన్‌లో విభిన్న డిజైనర్ ఉత్పత్తులను అందుబాటులో ఉంచామని నిర్వాహకులు తెలిపారు. దుస్తులు, గౌన్లు, చీరలు, పాదరక్షలు, ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఖడేకర్, ట్రెండ్ సెట్టింగ్ డిజైనర్, పండోర ఆర్ట్ గ్యాలరీ, సాఖ్ దుస్తులు, మోజ్రిస్ పంజాబ్, కాశ్మీరీ చేనేత, రతన్ టెక్స్‌టైల్ తదితర వస్త్రాలు ప్రదర్శనలో ఉంచామన్నారు. భీమవరం పరిసర ప్రాంత ప్రజలు సందర్శించాలని కోరారు.

రైతులకు ఉపయోగపడేలా అటానమస్ ఎలక్ట్రికల్ వాహనం


మాట్లాడుతున్న బోషణ్ మోటార్స్ ఇంజనీరింగ్ ఆపరేషన్ హెడ్ సూరి

భీమవరం: రైతులకు వివిధ రకాలుగా ఉపయోగపడే విధంగా అటానమస్ ఎలక్ట్రికల్ వాహనాన్ని రూపొందించినట్లు బోషణ్ మోటార్స్ ఇంజనీరింగ్ ఆపరేషన్ హెడ్ భూపతిరాజు సూరి చెప్పారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అటానమస్ ఎలక్ట్రికల్ వాహనం రైతాంగానికి ఏ విధంగా ఉపయోగపడుతుంది? వాహనం పనితీరు అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. ఆండ్రాయిడ్ ఫోన్ సహాయంతో నిర్దేశిత మార్గంలో వాహనం డ్రైవర్ లేకుండానే వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ హెడ్ బీఆర్‌కే వర్మ, కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్ రంగరాజు, బోషణ్ మోటార్స్ హెడ్ ఆఫ్ రోబోటిక్స్ వైస్ ప్రెసిడెంట్ జయ శ్రీధరన్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

కాళ్ల: భీమవరంలోని కోపల్లె వారి సత్రం నిర్మాణ దాత దంతులూరి జోగి జగన్నాథరాజు 115వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కోపల్లె వారి సత్రం, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో కోపల్లె గ్రామంలో వంశ పారంపర్య ధరకర్త మంతెన రామ్ కుమార్‌రాజు ఇంటివద్ద సుమారు 120 మందికి దుప్పట్లతోపాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసిందని రామ్‌కుమార్ రాజు తెలిపారు. సత్రం ఈఓ రుద్రరాజు గంగా శ్రీదేవి, దంతులూరి విజయరామరాజు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

భీమవరంలో మార్మోగిన జగన్నినాదం

- సీఎం వైఎస్ జగన్ సభకు తరలివచ్చిన ప్రజలు
- దారి పొడువునా పూలవర్షంతో స్వాగతం


మహానేత వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాన్వాయ్‌కు కేరింతలతో స్వాగతం పలుకుతున్న విద్యార్థులు


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జ్ఞాపికను అందిస్తున్న ప్రజాప్రతినిధులు


సీఎం జగన్‌కు ఎడ్ల బండి నమూనా అందిస్తున్న దృశ్యం


సీఎం జగన్, ప్రభుత్వ విప్ గ్రంధి కటౌట్‌లతో కార్యకర్తల జోష్


సీఎం జగన్ ఫొటో తీస్తున్న యువతులు


సభా ప్రాంగణం వద్ద ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

భీమవరం: పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన సభ విజయవంతం కావడంతో నియోజవర్గంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు పూర్తి జోష్‌లో ఉన్నారు. బైపాస్ రోడ్డులోని గ్రంధి వెంకటేశ్వరరావు జూనియర్ కళాశాలకు దగ్గరలో ఏర్పాటు చేసిన సభకు విద్యార్థులతోపాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతోపాటు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం పార్టీ నాయకులు, కార్యకర్తలను విశేషంగా ఆకట్టుకుంది. పట్టణంలోని లూథరన్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుంచి ప్రత్యేక వాహనంలో బయలుదేరిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మునిసిపల్ కార్యాలయం, తాలూకా ఆఫీసు రోడ్డు, ప్రకాశం చౌక్, అంబేడ్కర్ సెంటర్, తాడేపల్లిగూడెం రోడ్డులోని బీవీ రాజు విగ్రహం వద్ద నుంచి బైపాస్ రోడ్డు మీదుగా సభాస్థలికి చేరుకోవడానికి సుమారు రెండు కిలోమీటర్ల దారిపొడవునా ప్రజలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రకాశం చౌక్, అంబేడ్కర్ సెంటర్, తాడేపల్లిగూడెం రోడ్డు, బహిరంగసభ ప్రాంగణానికి వెళ్లే రోడ్డులోని వివిధ చోట్ల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రధానంగా అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, మనబడి నాడు–నేడు పథకాలపై ప్రజలను ఆకట్టుకునే విధంగా వివరించారు

రియల్ హీరో శ్రీనివాస్ అంటూ ప్రశంసలు

సీఎం జగన్ తన ప్రసంగంలో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రీల్ హీరో కాదు రియల్ హీరో అంటూ ప్రశంసలతో ముంచెత్తడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు భీమవరం పట్టణాన్ని జిల్లా కేంద్రం చేయాలంటూ కోరడం నియోజకవర్గం అభివృద్ధికి శ్రీనన్న ఇస్తున్న ప్రాధాన్యత అంటూ సీఎం తెలపడం శ్రేణులు ఉత్సాహాన్ని నింపింది.

సీఎం జగన్‌కు ఘన స్వాగతం

ముందుగా హెలీకాప్టర్‌లో వచ్చి సీఎం జగన్‌కు శాసనమండలి చైర్మన్, జిల్లా మంత్రులు, ప్రభుత్వ చీఫ్‌విప్, విప్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు బి.శ్రీ వెంకట రమణ, జె.హైమావతి, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, ఎంపీపీ పేరిచర్ల నరసింహారాజు, జెడ్పీటీసీ కాండ్రేగులు నరసింహారావు, గిరిశాల కృష్ణ శ్రీనివాస్, కలెక్టర్ ప్రశాంతి, డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్, ఎస్పీ యు.రవిప్రకాష్, జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డితదితరులు ఘన స్వాగతం పలికారు.

అన్ని దారులూ జగనన్న సభ వైపే


వీరవాసరం: రాయకుదురు నుంచి తరలివెళ్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు


భీమవరం అర్బన్: కొత్తపూసలమర్రులో సీఎం జగనన్న సభకు తరలివెళ్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు


ఆకివీడు: సీఎం సభకు మహిళలు వెళుతున్న బస్సులకు జెండా ఊపిన మెప్మా అధ్యక్షురాలు జ్యోతి


ఉండి: సీఎం సభకు వెళుతున్న రైతులు, మహిళలు, విద్యార్థులు, పార్టీ నాయకులు


పాలకోడేరు: సీఎం జగన్ సభలో పార్టీ శ్రేణులు

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భీమవరంలో విద్యాదీవెన సభకు వీరవాసరం మండలం నుండి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణులు శుక్రవారం తరలివెళ్లారు. అభివృద్ధి ,సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవడానికి స్వచ్ఛందంగా ర్యాలీగా తరలివెళ్లారు. మండలకేంద్రమైన వీరవాసరం తో పాటు రాయకుదురు, కొణితివాడ, తోలేరు, మడుగు పోలవరం, అండలూరు, ఉత్తరపాలెం, నేలపోగుల, పంజా వేమవరం, తోకలపూడి, చింతలకోటగరువు, వడ్డిగూడెం, వీరవల్లివారిపాలెం, పెర్కిపాలెం, నందమూరి గరువు, బొబ్బనపల్లి, మత్స్యపురి, మత్స్యపురిపాలెం, తోకలపూడి, బొబ్బనపల్లి, బాలేపల్లి, మెంటేపూడి, బలుసుగొయ్యిపాలెం తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలివెళ్లాయి. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు జెండాలను ఊపి ర్యాలీలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పి.సత్యనారాయణ, వీరవల్లి శ్రీనివాసు, గెడ్డం భారతి, చికిలే మంగతాయారు, నాగరాజు వెంకట శ్రీనివాస రాజు, నూకల కనకారావు, కందుల సురేష్, సీహెచ్ సత్యనారాయణమూర్తి, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి, కురెళ్ల త్రిమూర్తులు, వేగేశ్న వర్మరాజు, కోడి అప్పారావు, గెడ్డం భాస్కరరావు పాల్గొన్నారు.

భీమవరం మండలంలో

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు మండలంలోని గొల్లవానితిప్ప, దిరుసుమర్రు, యనమదుర్రు, తాడేరు, బేతపూడి, తుందుర్రు, అనాకోడేరు, కొమరాడ, ఎల్‌వీఎన్ పురం, పెదగరువు, రాయలం, చినఅమిరం, కొవ్వాడ అన్నవరం, నరసింహపురం, దొంగపిండి, కొత్తపూసలమర్రు, తోకతిప్ప, లోసరి, నాగిడిపాలెం, దెయ్యాలతిప్ప, గూట్లపాడు, శ్రీరామపురం, కోమటితిప్ప నార్త్ తదితర గ్రామాల నుంచి శుక్రవారం పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తరలివెళ్లారు. ప్రజా నాయకుడు, సంక్షేమ రథసారధి, తమ అభిమాన నాయకుడు సీఎం జగనన్న భీమవరం వస్తున్నారనే తెలియడంతో ఉదయాన్నే వైఎస్సార్ సీపీ నాయకులు బస్సులు ఏర్పాటు చేయడంతో స్వచ్ఛందంగా మహిళలు తరలివెళ్లారు. ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి నామన మహేష్, వైస్ ఎంపీపీ తిరుమాని గంగా భవానీ, కొప్పర్తి పద్మజ సర్పంచ్‌లు జిల్లా కొండయ్య, ఒడుగు ముత్యాలరావు, రామాని శివాజీ వర్మ, చిల్లే వెంకటేష్, కోళ్ల బాలకృష్ణ, తిరుమాని శ్రీను, బూరబత్తుల రామ్మూర్తి, కోళ్ల బాలకృష్ణ, కేతా నాగబాబు, ఆరేటి పెద్దబ్బు, ఎంపీటీసీ సభ్యులు తిరుమాని తులసీరావు, బొమ్మిడి కొండరాజు రామాని పండు, మైనపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జన ఉత్సాహమే విజయానికి నాంది

ఆకివీడు: ప్రజలు ఉత్సాహంతో సభలను విజయవంతం చేయడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో విజయానికి నాంది అని మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి అన్నారు. ఆకివీడు మండలంలోని మహిళలు 15 బస్సుల్లో సీఎం జగన్ సభకు శుక్రవారం భీమవరం బయలుదేరి వెళ్లారు. బస్సులకు పార్టీ జెండా ఊపి ప్రారంభించిన జ్యోతి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని, అన్ని వర్గాల ప్రజల అండదండలు సీఎం జగన్‌కు మెండుగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు, శిరపు శ్రీనివాస్, అందే రాజబాబు, యర్రా కేశవ, పులవర్తి లక్ష్మణ్, జోగి నాగరాజు, కేశిరెడ్డి దిలీప్ పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన రైతులు, మహిళలు, విద్యార్థులు

ఉండి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు ఉండి నుంచి విద్యార్థులు, రైతులు, మహిళలు, వైఎస్సార్ సీపీ నాయకులు భీమవరం పట్టణానికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. 19 గ్రామాల్లోని 21 సచివాలయాల పరిధిలోని వందలాది మంది ఉండి నుంచి బయలుదేరగా, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ జెండాలు ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆత్మబంధువు సీఎం జగన్ అని, సంక్షేమం పొందిన ప్రతి ఒక్కరూ రెట్టించిన ఉత్సాహంతో ఆయన సభకు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున, శేషాద్రి శ్రీను, గాంధీరాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభలో పాలకోడేరు శ్రేణులు

పాలకోడేరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభకు పాలకోడేరు మండలం నుంచి ప్రజలు, కార్యకర్తలు అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో భీమవరం తరలివెళ్లారు. టూ వీలర్స్, సొంత వాహనాలపైనా స్వచ్ఛందంగా తరలివెళ్లారు. మండలం నుంచి సుమారు 50 బస్సుల్లో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మహిళలు సీఎం సభకు తరలివెళ్లారు.

టెక్‌ఫెస్ట్‌లతో మేధో సంపత్తి పెరుగుదల


విష్ణు కళాశాలలో వేలియంట్ -2కే23 సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం: టెక్ ఫెస్ట్‌లు విద్యార్థుల మేధో సంపత్తి పెంపొందించుకునేందుకు ఉపయోగపడతాయని క్లియర్ ట్రయిల్ టెక్నాలజీస్, వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రభు చరణ్ గారపాటి అన్నారు. విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో వేలియంట్ – 2కే23 జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం ఆవిష్కరణ మహోత్సవంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. లేటెస్ట్ టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్, చాట్ జీపీటీ, మెషిన్ లెర్నింగ్ వంటి సాంకేతిక అంశాలను ఉపయోగించి నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులు పురోగమించాలని ఆకాంక్షించారు. అనంతరం వేలియంట్ 2కే23 సావెనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దశిక సూర్యనారాయణ, టెక్ ఫెస్ట్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసరాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'

కాళ్ల: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నాలుగోరోజు మండలంలోని ఏలూరుపాడు, కాళ్ల, కలవపూడి, సీసలి, కోపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో ఆటల పోటీలు కొనసాగాయి. ఆయా గ్రామాల పరిధిలో ఉన్న 21 సచివాలయాల్లో 40 జట్లు కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాయి. సచివాలయ ఉద్యోగులు, పార్టీ నాయకులు సమక్షంలో క్రీడలను నిర్వహించారు.

మండల స్థాయి పోటీలకు 17 టీములు

ఆకివీడు: ఆకివీడు మండలం సిద్ధాపురం, చినకాపవరం, ఆకివీడు, చెరుకుమిల్లి, పెదకాపవరం గ్రామాల్లోని హైస్కూళ్ల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు కొనసాగుతోన్నాయి. సచివాలయ స్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలు ముగిశాయి. బ్యాడ్మింటన్ 17 టీములు మండల స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. శుక్రవారం ఆయా క్రీడా ప్రాంగణాల్లో కబడీడ, క్రికెట్, వాలీబాల్, ఖోఖో క్రీడా పోటీల్లో 20 టీములు తలబడ్డాయి. క్రికెట్ పోటీలు, కబడ్డీ పోటీలను యువకులు, విద్యార్థులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో తిలకించారు.